PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

బుధవారం 14-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :134 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

## పద్మ అవార్డుల పేరిట సీఈసీలకు కాంగ్రెస్ లంచం



"కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికల కమిషనర్లుగా పనిచేసిన అధికారులకు.. పదవీ విరమణ తర్వాత రాజకీయ పదవులు, పద్మ అవార్డులు ఇచ్చి ప్రయోజనం చేకూర్చింది. గత కొన్నిరోజులుగా రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరి, పిల్ల చేష్టలను చూస్తున్నాం. ఆయన పార్టీ ఈసీలకు ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చింది. మాజీ సీఈసీ టీఎన్ శేషన్‌ను ఎల్‌కే ఆద్వాణీకి వ్యతిరేకంగా నిలబెట్టింది.

2లో

## ట్రంప్‌పై పెట్టుబడి.. మస్క్‌కు రూ.66 లక్షల కోట్ల లాభం

### అమెరికా నేత ఎద్దేవా..!



భారత్‌లో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలకు అనుమతుల జాప్యంపై ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ చేస్తోన్న విమర్శలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు ఆయనపై అమెరికా సెనెటర్ బెర్నీ సాండర్స్ ఎదురుదాడి చేశారు.

2లో

## మాతో పాటు ఇతరులూ ఎదగాలనుకుంటాం

### మోదీ కీలక వ్యాఖ్యలు



2లో

## సీట్ల సర్దుబాటుపై చర్చలు..

### పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ



అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా.. పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.

## సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ప్రకటన



- గతేడాది మాదిరిగానే 34% బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం.
- ఒక్కో సింగరేణి ఉద్యోగికి రూ.1,53,912; ఒప్పంద కార్మికుడికి రూ.5,500.
- సింగరేణికి రూ.1,754 కోట్ల లాభాలు వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి.



- ఉద్యోగుల సర్వీసు, రిటైర్మెంట్‌కు సంబంధించిన నిబంధనల ప్రకారం కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీతో పాటు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు ప్రయోజనం లభించనున్నట్లు పేర్కొన్నారు.
- ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భరోసా లభించనుంది.

## 20 ఏళ్ల పోరాటానికి ఫలితం..

### ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ డిమాండ్ నెరవేరడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

ఈ నేపథ్యంలో గ్రాట్యుటీ మంజూరు నిర్ణయం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు ఎంతో ఊరటనివ్వనుంది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ 20 ఏళ్ల పోరాటానికి గుర్తింపుగా నిలుస్తుందని ఉద్యోగ సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో భరోసాను పెంచడంతో పాటు, భవిష్యత్తులో తమ కుటుంబాల ఆర్థిక భద్రతకు తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి గడ్కరీతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ



దిల్లీ: తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయ్యారు. తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ భేటీలో ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు ఆమోదం చెప్పారు. హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించి సానుకూలంగా స్పందించారు.

## పాఠశాలలకు స్థానిక వెండర్ల ద్వారానే సరకులు పంపాలి: హరీశ్‌రావు



**హాస్టళ్లలో సరకుల సరఫరా పీఎంయూ టెండర్లను రద్దు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక వెండర్ల ద్వారా సరకులు సరఫరా చేయాలన్నారు.**

పాఠశాల యూనిట్‌గా డీపీసీ ద్వారా స్థానిక వెండర్లకే బాధ్యత ఇవ్వాలన్నారు. అప్పుడే చిరు వ్యాపారులకు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు కూడా నాణ్యమైన సరకులు అందుతాయని చెప్పారు. కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ కట్టబెట్టడం దుర్మార్గమని ఆక్షేపించారు. పాత విధానాన్ని పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
14-10-2026

# సంపాదకీయం

## లంచాల్లో మనం విశ్వగురువులం!

ప్రతివారం ఇద్దరో ముగ్గురో ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నారు. సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో చట్టాన్ని ఉల్లంఘించడానికో, తప్పులు చేయడానికో లంచం అడుగుతారు. కానీ, చట్టబద్ధంగా చేయాల్సిన పనిని నిర్వర్తించడానికి సైతం లంచం డిమాండ్ చేసే సంస్కృతి మన దేశంలో మాత్రమే కనిపిస్తోంది! మన ప్రభుత్వోద్యోగులు తాము నిర్వర్తించాల్సిన అధికారిక బాధ్యతను వ్యక్తిగత ఆదాయ మార్గంగా మార్చుకుని, లంచం ఇవ్వగలిగే వారికే సేవలు అందించడం ప్రారంభించి చాలా కాలమైంది. నిత్యం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చే సామాన్యులకు ఈ అవినీతి తీవ్రత, దాని విస్తృతి ఎంత దారుణంగా ఉన్నాయో స్పష్టంగా తెలుసు.

సమాజంలో మధ్యతరగతి వర్గానికి ఈ అవినీతి అసలు ఒక సమస్యగానే కనిపించకపోవచ్చు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కోట్లు వెచ్చించి గేటెడ్ కమ్యూనిటీల్లో ఇళ్లు కొంటున్నారు, పిల్లలను విదేశాల్లో చదివిస్తున్నారు, నూతన దంపతుల హనీమూన్‌ను మాల్దీవులలో ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ కేవలం తమ నెల జీతంతోనే సాధించామని చెప్పే స్థితి లేదు. మరోవైపు, 'ఇప్పటికీ అద్దె కొంపలోనే ఉన్నాం' అని ఆవేదన చెందే గృహిణి, తన భర్త నిజాయితీని మెచ్చుకోవడానికి బదులు అతని చేతగానితనాన్ని ఎత్తి చూపుతుంది. 'కుటుంబంలో ఒక్కరికి సర్కారీ కొలువు వస్తే, వంశమంతా బాగుపడింది' అనే మెచ్చుకోలు వెనుక బినామీ ఆస్తులు, అవినీతి సంపాదనతో కూడిన లోతైన లంకె దాగి ఉంది.

'ఆ ఐఏఎస్ అధికారి మంచి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు' అనే వార్తలు, సమాజంలో అవినీతి ఏ స్థాయిలో సాధారణీకరణ అయిందో చాటి చెబుతున్నాయి. 'ఆదాయం వచ్చే సీటు మారితే నెలకు లక్షల్లో నష్టం జరుగుతుంది' అనే వారిలో, లంచాన్ని తమ హక్కుగా భావించే తీరు కనిపిస్తుంది. 'అందరూ చేసే పనే కదా!' అనే మాటలో అవినీతికి సమర్థన లభిస్తుండగా.. 'నేనొక్కడినే తిన్నానా? పైన ఉన్న వారికీ తినిపించలేదా?' అనే వాదనల్లో అవినీతి ముఠాల అక్రమ వలయం స్పష్టమవుతోంది. 'నీతిగా ఉండటానికి నేనేమైనా గాంధీనా?' అనే సమాధానం చూస్తే, నేటి సమాజంలో నిజాయితీ ఎంత అరుదైన విషయంగా, చులకనగా మారిపోయిందో అర్థమవుతుంది.

పదవీ విరమణ చేసిన తరువాత గౌరవంగా విశ్రాంతి తీసుకోకుండా, ఎన్నికల వైపు లంఘించేవారు దానిని ఒక సహజ పరిణామంగా చిత్రీకరిస్తున్నారు! ఇటువంటి వారు రాజకీయాల్లో చేరుతున్నంత కాలం, ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకమని నమ్మడం కష్టం. అలాగే, విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చి కోట్లు ఆర్జించిన వ్యక్తులు, సేవ చేయడానికే రాజకీయాల్లోకి వస్తున్నారని ఎవరూ నమ్మడం లేదు. నీతిగా బతకడం అంటే జీవితంలో ఓడిపోవడమే అని భావించే సమాజంలో, అధికారంలో ఉన్నవారు పదే పదే గెలుస్తుంటే వారు లంచాలు తిననట్టా? లేదా ఇతరులకు తినిపించనట్టా? మనకు చూపిస్తున్న దృశ్యం వెనుక ఉన్న వాస్తవాన్ని ఎందుకు గుర్తించలేకపోతున్నాం?

ఏదైనా ఒక శాఖలోని ఉద్యోగి అవినీతి సొమ్ముతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినప్పుడు-- 'ఇది మా శాఖకు ఎంతో చెడ్డపేరు తెచ్చిపెట్టింది' అని బహిరంగంగా ఖండించిన మంత్రులు ఉన్నారా? లేరు. వారి ఈ మౌనం వెనుక దాగి ఉన్న నిండు సత్యాలేమిటి? ఒక లాభసాటి పదవిని ఎలా దక్కించుకోవాలో, ఆ సీటులో కూర్చుని ఎవరు ఏ స్థాయిలో చెలరేగిపోతున్నారో సంభ్రమాశ్చర్యాలతో చర్చించుకునే ముఠాలకు అధికార కారిడార్లలో కొదవలేదు. అవినీతిని ఒక కళాత్మక నైపుణ్య స్థాయికి తీసుకెళ్లిన వారి పట్ల సమాజంలోనూ, తోటి అధికారుల్లోనూ ఒక రకమైన గౌరవం పెరిగిపోతోంది. ప్రత్యేక శిక్షణ లేకుండానే లంచాల ఆర్జనలో ఇటువంటి 'నైపుణ్యం' సాధించడం సాధ్యం కాదు. ఇలాంటి అధికారులకు ఇతర శాఖల నుంచి కూడా తీవ్రమైన డిమాండ్ ఉంటుంది! నిబంధనలను పక్కనపెట్టి నిధులు రాబట్టగల నేర్పరులైన ఇటువంటి అధికారులను వెతికి మరీ మంత్రుల పేషీల్లో ప్రత్యేక అధికారులుగానో, సలహాదారులుగానో నియమించుకుంటున్నప్పుడు.. సాదాసీదా ఉద్యోగి మాత్రం మేతమేయకుండా గట్టు మీద కూర్చుంటాడా? నిఘా వ్యవస్థలు కునుకు తీస్తున్నప్పుడు ఆ ఉద్యోగి హఠాత్తుగా కోట్లు పోగేసినట్టు చెప్పడం కుదురుతుందా? 'వేల కోట్లు కొల్లగొట్టిన బడా తిమింగలాలను వదిలేసి, కేవలం వందల కోట్లు కూడబెట్టిన చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు' అనే విమర్శే ఇక్కడ సత్యానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతేకాదు, 'ఒకవేళ నిజంగా అవినీతి ప్రక్షాళన మొదలుపెడితే అసలు ఎంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించగలం? అందుకే ఒక పరిమితి దాటకుండా అవినీతిని అదుపు చేయడమే ప్రభుత్వ బాధ్యత' అంటూ ఒక అగ్రనేత చేసే ప్రకటనలోని నిజాయితీని చూడాలి. వంద రూపాయల లావాదేవీలో పది రూపాయల అవినీతి ఆమోదయోగ్యమే అయితే.. అదే ప్రాతిపదికన లక్ష కోట్ల బడ్జెట్‌లో పదివేల కోట్ల అవినీతి కూడా సహజంగానే ఆమోదనీయం అవుతుంది కదా?

అణగారిన వర్గాలు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని పడే ఆరాటం కేవలం సామాజిక గుర్తింపు కోసమే అయి ఉంటే ఎంత బాగుండేదో! అధికారం అనేది ప్రజలందరి ఉమ్మడి వనరు అని, పుట్టుక నుంచి చావు వరకు సామాన్యుడికి దాంతో అవసరం పడుతుందనే స్పృహ అందరికీ ఉంది. కానీ అదే సమయంలో, ప్రభుత్వంపైనే పూర్తిగా ఆధారపడే బలహీన వర్గాల కష్టార్జితాన్ని అధికార బలంతో ఎలా ఒడుపుగా పిండుకోవచ్చో అనే తెలివితేటలు కూడా ఉద్యోగులలో పెరిగిపోతున్నాయి.

అవినీతిని అర్థం చేసుకోవడానికి దానికి ఉన్న సామాజిక సందర్భాన్ని కూడా పరిశీలించాలి. నేటి మధ్యతరగతిని ఒక కొత్త ఆకర్షణల ప్రపంచం ఆహ్వానిస్తోంది. అయితే అది శ్రీశ్రీ ఊహించిన 'మరో ప్రపంచం' కాదు. భౌతిక సుఖాలు, విలాసవంతమైన జీవితపు కొత్త రుచుల ప్రపంచం! ఫామ్‌హౌస్‌లు, విదేశీ విద్యలు, అట్టహాసంగా జరిగే డెస్టినేషన్ వెడ్డింగ్‌లు వారిని ఊరిస్తున్నాయి. థాయ్‌లాండ్, వియత్నాం, దుబాయ్, లాస్ ఏంజెల్స్ వంటి విదేశీ తీర్థాల నుంచి.. మానససరోవరం, అయోధ్య, కేదారనాథ్, పశుపతినాథ్‌ల ఆధ్యాత్మిక గమ్యస్థానాల వరకు అన్నీ ఆకర్షిస్తున్నాయి. కేవలం సాధారణ ఉద్యోగాల నెలసరి జీతాలతోనే ఈ ఖరీదైన గమ్యాలను చేరుకోవాలనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఒకవైపు ఇటువంటి విలాసవంతమైన జీవనశైలిని ప్రోత్సహించి, ఆరాధించి, సమాజంలో గౌరవాలు కట్టబెడుతూ.. తీరా ఆ హోదా కోసం అక్రమంగా నోట్ల కట్టల శిఖరాలను అధిరోహించిన వారిని 'నూరు తప్పులు చేశారు' అని వేలెత్తి చూపడం తర్కానికి అందని విషయం. నిజానికి నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం చుట్టూ తిరిగే కథలు చాలా మందికి స్ఫూర్తిని ఇస్తున్నాయేమో చూడాలి.

వ్యవస్థ తనకు లేని విశ్వసనీయతను ఉన్నట్టు ప్రదర్శించడానికి చేసే ప్రయత్నం ఫలిస్తున్న దాఖలా లేదు. కెమెరాల ముందు నోట్ల కట్టలను లెక్కించడం సులభమే కావచ్చు కానీ, ఆ సంపద వెనుక ఉన్న సూత్రధారులను, బినామీ వ్యవస్థల అసలు రూపాన్ని బయటకు తీయడం అంత తేలిక కాదు. 'అయినప్పటికీ రైడుకు పోయిరావలెను...' అంటూ సాగే ఈ విఫల నాటకాన్ని రక్తి కట్టించడం సాధ్యం కాదు. ఈ ముసుగు నాటకం ఆడక తప్పకపోవచ్చు. కానీ, జీవితంలో ఎదగడం అంటే కేవలం ఆస్తులు, సంపద పోగేయడమే అని భావించే నైతిక దారిద్ర్యం ఉన్నంత కాలం.. సమాజం అనివార్యంగా ఈ అవినీతి సుడిగుండంలోకి జారిపోతూనే ఉంటుంది. తప్పని తెలిసే ఈ తంతు సాగిపోతోంది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే రాజోద్యోగులు పాల్పడే నలభై రకాల అక్రమాలను 'అర్థశాస్త్ర' కర్త కౌటిల్యుడు గుర్తించాడు. అయితే, నాటి ఆ ఘనమైన వారసత్వాన్ని నేడు యథావిధిగా కొనసాగిస్తున్న వారిని సమాజం జాతిరత్నాలు అంటుంటే, చట్టం మాత్రం మొక్కుబడిగా 'అవినీతిపరులు' అంటోంది.

ఇదంతా ఎవరికి తెలియదు? అందరికీ తెలిసిన విషయం ఎందుకు చెప్పాలి? అన్యాయం జరుగుతున్నప్పుడు చూసి కూడా మౌనంగా ఉండేవారికి, అన్యాయానికి పాల్పడిన వారి కంటే ఎక్కువ శిక్ష పడాలని ద్రౌపది అంటుంది. దుర్యోధన దుశ్శాసనులు మదంతో అన్యాయానికి ఒడిగడుతుంటే.. ఆ అన్యాయం తమ కళ్లెదుటే జరుగుతున్నా భీష్మాచార్యులు, ద్రోణాచార్యులు మౌనంగా ఉండిపోవడం మరింత తీవ్రమైన నేరమని మహాభారతం వాదిస్తుంది. లంచం తీసుకునే సాధారణ ఉద్యోగి నేరస్థుడే కావచ్చు, కానీ వ్యవస్థకు ఆమోదయోగ్యంగా మారిపోయిన ఈ సామాజిక-- రాజకీయ అవినీతి సంస్కృతి ముఖ్యంగా పేదలకు ఎంతో ప్రమాదకరమైనది!

## సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ప్రకటన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. గతేడాది మాదిరిగానే 34 శాతం బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో సింగరేణి ఉద్యోగికి రూ.1,53,912 వస్తుందని వివరించారు. ఒప్పంద కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చినట్లు వెల్లడించారు.

## ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఆమ్రపాలిని తెలంగాణకు బదిలీ చేయడాన్ని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) సమర్థించింది. ఈ తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును.. అదే కోర్టులో ఆమ్రపాలి సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆమ్రపాలిని ఏపీ క్యాడర్‌కు కేటాయించగా.. ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలంటూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తూ ఆమెను తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..?: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అధికారం కోసం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా రాహుల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "పార్లమెంట్‌లో విపక్షాలు నవ్వులపాలవ్వడం దేశ ప్రజలు చూశారు. ఇప్పుడు మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, అజిత్ ధోబాల్ దేశానికి ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కూడా గద్దె దిగాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే.. ఈసీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ది బాధ్యతా?. ఆ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..? మీకు అనుకూలంగా ఆదేశాలు ఇవ్వలేదని సీజేఐని బెదిరిస్తున్నారు. భారత్ ఏమైనా సోనియా కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాపర్టీనా?. భారత్‌లో కాంగ్రెస్ మార్కు, నియంతృత్వపు రాజకీయం నడవదు" అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై కూటమి చర్చలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరపున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా.. పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతి రెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతి రెడ్డి అలియాస్ గౌతమి శ్వేత కోటను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె గత వైకాపా ప్రభుత్వం హయాంలో ఆ పార్టీ సోషల్ మీడియా వేధింపులకు గురయ్యారు. ఆ సమయంలో వేలాది ట్రోల్స్‌ను తట్టుకుని తెదేపా తరపున పోరాడారు.

## వర్షాలు లేక వాడిపోయిన మిరప తోటలు..



విడపనకల్లు: అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం పొలికి గ్రామంలో వర్షాలు కురవక మిరప పంట పూర్తిగా దెబ్బతింది. సకాలంలో వర్షాలు పడకపోవడంతో మొక్కలు ఎదుగుదల లేక వాడిపోయాయి. దీంతో రైతులు కూలీలను పెట్టి పంటను పూర్తిగా తొలగించారు. గ్రామానికి చెందిన బసన్న, గోవిందు అనే రైతులు 10 ఎకరాల్లో దాదాపు రూ.6 లక్షల పెట్టుబడితో మిరప సాగు చేశారు. అయితే పంట చేతికి రాకుండానే పాడైపోవడంతో పెట్టుబడి మొత్తం పోయి తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చివరి నిమిషంలో ప్రశ్నపత్రం తయారీతో..

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నపత్రాల లీకేజీ కట్టడిపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, పరీక్షల సంస్కరణలపై ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తున్న నందన్ నీలేకని (ఛీఱఅఝఱఅ చీఱశ్రీవఝఱఅఱ) కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుగానే తయారు చేసిన పేపర్‌కు బదులు.. ఒక పెద్ద క్వశ్చన్ బ్యాంక్ నుంచి చివరి నిమిషంలో ప్రశ్నపత్రాన్ని రూపొందించడమనేది ఈ సమస్యను అరికట్టేందుకు ఒక మార్గమని చెప్పారు. దిల్లీలో 'బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్ 2026' కార్యక్రమంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. పరీక్ష జరిగే రోజే కృత్రిమ మేధ తో పరీక్ష పత్రాన్ని రూపొందించగలమా? అని అడగ్గా.. ఆయన అవునని సమాధానమిచ్చారు.

"అసలు ఈ సమస్య ఎందుకు తలెత్తుతోందో దాని మూల కారణాలను గుర్తించి, ఒక క్రమబద్ధమైన విధానంతో పరిష్కరించవచ్చు. దీని కోసం సాంకేతికత వినియోగం అవసరం. మా కమిటీ ఇలాంటి వ్యవస్థాపరమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుంది. అదేవిధంగా అన్ని పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (జదీ) మార్చే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. మా సూచనలను అమలు చేయడానికి ప్రధాని ఎంతో ఆసక్తిగా ఉన్నారని భావిస్తున్నాను" అని నీలేకని తెలిపారు. సాంకేతికతను పెద్దఎత్తున అమలు చేస్తున్నప్పుడు.. అది ప్రజలందరికీ ఎలా ప్రయోజనకరంగా ఉంటుందనే దానిపై తాను ఎల్లప్పుడూ దృష్టి పెడతానని అన్నారు.

## పద్మ అవార్డులతో సీఈసీలకు కాంగ్రెస్ ప్రయోజనాలు:

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతోన్న తరుణంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పద్మ అవార్డులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు లంచం ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని ఎన్నికల కమిషనర్లందరూ స్వతంత్రంగా పనిచేశారన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

"కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికల కమిషనర్లుగా పనిచేసిన అధికారులకు.. పదవీ విరమణ తర్వాత రాజకీయ పదవులు, పద్మ అవార్డులు ఇచ్చి ప్రయోజనం చేకూర్చింది. గత కొన్నిరోజులుగా రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరి, పిల్ల చేష్టలను చూస్తున్నాం. ఆయన పార్టీ ఈసీలకు ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చింది. మాజీ సీఈసీ టీఎన్ శేషన్‌ను ఎల్‌కే ఆడ్వాణీకి వ్యతిరేకంగా నిలబెట్టింది. మాజీ సీఈసీ ఎంఎస్ గిల్‌కు పద్మ విభూషణ్ ఇచ్చింది. ఆ పార్టీ తనకు అనుకూలంగా ఉన్న ఈసీలందరికీ ప్రయోజనం చేకూర్చింది. 1986లో ఆర్కే త్రివేదిని గుజరాత్ గవర్నర్‌గా నియమించింది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా నియామకాలు చేపట్టేది. సంబంధిత వర్గాలు ఎవరితోనూ సంప్రదింపులు, చర్చలు లేకుండా నియామకాలు చేపట్టేది. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023లో ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం కింద ప్రతిపక్ష నాయకుడు ఎంపిక కమిటీలో సభ్యుడిగా ఉన్నారు" అని గోయల్ వెల్లడించారు.

## బాలుడి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు.. ముగ్గురి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

అనపర్తి గ్రామీణం : ఐదేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనపర్తి శివారులో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న రాసూరు బ్రహ్మారాజు-పద్మ దంపతుల చిన్న కుమారుడు కృష్ణ (5) గత నెల 23న అనపర్తి ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు.

సాంకేతిక ఆధారాల సహాయంతో పరిశీలిస్తూ దాదాపు 15 రోజుల పాటు శ్రమించి బాలుడు పిఠాపురంలో ఉన్నట్లు గుర్తించారు. ద్వారపూడికి చెందిన ఇందుగమల్లి కుమారి, పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మోర్తా నాగార్జున, కోరుకొండకు చెందిన పాత నేరస్థుడు, రౌడీషీటర్ ఏడిద విజయ్‌కుమార్ కలిసి ఈ కిడ్నాప్‌నకు పాల్పడినట్లు డీఎస్పీ విద్య చెప్పారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు పిఠాపురం ఇందిరానగర్‌లోని నాగార్జున ఇంటిపై దాడి చేసి బాలుడిని సురక్షితంగా రక్షించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులను డీఎస్పీ విద్య అభినందించారు.

## భక్తులకు సమగ్ర సమాచారం.. సేవల్లో అత్యాధునిక సాంకేతికత: తితిదే ఐటీ జీఎం వేంకటేశ్వర్లు నాయుడు




తిరుమల: తిరుమలకు విచ్చేసే భక్తులకు సమగ్ర సమాచారం, మెరుగైన సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వేంకటాద్రి యాప్‌ను ప్రారంభించినట్లు తితిదే ఐటీ జీఎం వేంకటేశ్వర్లు నాయుడు తెలిపారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం తితిదే విస్తృతంగా ఐటీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దర్శన క్యూలైన్ల నిర్వహణను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. త్వరలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ూచీూ=) వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీ సాయంతో ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ రోజున గ్యాలరీ పాసుల జారీకి క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### రూ.300 దర్శన టికెట్లపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల బుకింగ్‌పై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని వేంకటేశ్వర్లు నాయుడు విజ్ఞప్తి చేశారు. టికెట్లు పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉండగా, వాటికి పదిరెట్లు అధికంగా డిమాండ్ ఉండటంతో టికెట్లు లభించకపోవడాన్ని వెబ్‌సైట్‌లో సమస్యగా భావిస్తున్నారని తెలిపారు. దర్శన టికెట్ల బుకింగ్‌పై సందేహాలుంటే తితిదే అధికారిక హెల్ప్‌లైన్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తితిదే సీపీఆర్వో డాక్టర్ టి. రవి, శ్వేత డైరెక్టర్ డాక్టర్ వేమా వేంకటరత్నం పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి..
అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాలు






**మెదక్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వర్షపాతం పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, భూగర్భ జలాల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగు, విత్తనాల సరఫరా, వ్యవసాయం, విద్యుత్, తాగునీటి రంగాలపై ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలను సమీక్షించారు. గత సీజన్‌తో పోలిస్తే ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు, చెరువులు, ఇతర నీటి వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు వరి సాగుపైనే ఆధారపడకుండా కంది, మొక్కజొన్న, పెసర, మినుములు, శనగ, వేరుశనగ, సోయాబీన్, జొన్న, సజ్జ తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగు ద్వారా తక్కువ నీటి వినియోగంతో మెరుగైన ఆదాయం పొందే అవకాశాలను రైతులకు వివరించాలని తెలిపారు. వరి సాగుతో కలిగే లాభనష్టాలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, అవసరమైన విత్తనాల లభ్యత, సాగునీటి వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి, వ్యవసాయం, విద్యుత్, తాగునీటి సరఫరా రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాంసాన్‌పల్లిలో మూడో రోజు మహాలక్ష్మి దేవి పూజలు

- శ్రీ మహాధనలక్ష్మి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**అందోల్ అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**



అందోల్ మండలం రాంసాన్‌పల్లి గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు నవదుర్గాదేవి అమ్మవారు శ్రీ మహాధనలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దివ్యదర్శనాన్ని కనులారా వీక్షిస్తూ, మనస్ఫూర్తిగా "ఓం శ్రీ మాత్రే నమః" మంత్రాన్ని జపించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పృథ్వీరాజ్, జోగేందర్, మల్లేష్ గౌడ్, శంకర్, మొగులయ్య, లక్ష్మణ్, శివకుమార్, శ్రీనివాస్, గోపాల్, శంకు, వెంకటేశం, గ్రామ సర్పంచ్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం.. రజక సంఘం ఆధ్వర్యంలో తీవ్ర నిరసన

**మెదక్: సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ అక్టోబర్ 14**
మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, రజక ఐకాన్ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుశ్చర్య స్థానికంగా మరియు రజక సంఘాల్లో తీవ్ర ఆగ్రహం ఉద్రిక్తతలకు దారితీసింది.
ప్రధానాంశాలు:
ఘటన వివరాలు: మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసానికి గురికావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే రజక సంఘం నాయకులకు, పోలీసులకు సమాచారం అందించారు.
రజక సంఘం ఆందోళన: విగ్రహ ధ్వంసంపై రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన అసాంఘిక




శక్తులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల స్పందన: సమాచారం అందుకున్న వెంటనే సీఐ మహేష్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆందోళనకారులతో మాట్లాడి, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు: ఈ ఘటనపై రజక సంఘం నాయకులు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. రాజకీయ నాయకుల మద్దతు: విగ్రహం ధ్వంసం వార్త తెలిసిన వెంటనే పలు పార్టీల నాయకులు (బీఆర్ఎస్ తదితరులు) సంఘటనా స్థలానికి చేరుకుని రజక సంఘం ఆందోళనకు మద్దతు ప్రకటించారు. విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఘనవిజయం



**నర్సాపూర్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ వి. సాయి ప్రతినిధి):**
ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ (౨ఔఖ) ఘనవిజయం సాధించింది. నర్సాపూర్ బస్ డిపోలో డిపో కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 108 ఓట్లకు గాను ౨ఔఖ యూనియన్‌కు 100 ఓట్లు లభించడంతో భారీ మెజారిటీతో విజయం సాధించింది. అదేవిధంగా రాష్ట్రస్థాయి ఎన్నికల్లోనూ మొత్తం 108 ఓట్లకు గాను 105 ఓట్లు ౨ఔఖ యూనియన్‌కు లభించినట్లు పోలింగ్ అధికారులు ప్రకటించారు. ఈ విజయంతో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా నర్సాపూర్ డిపో ౨ఔఖ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఆవుల రాజిరెడ్డి యూనియన్ ప్రతినిధులను, డిపో కార్యదర్శిగా ఎన్నికైన వెంకట్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయం కార్మికుల నమ్మకానికి, ఐక్యతకు నిదర్శనమని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి






- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
సీసీ కెమెరాల ఏర్పాటు, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. కేసులను ె ప ం డ ి ం గ ్ ల ో ఉంచకుండా సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో సంఘటనా స్థలంలో లభించే ఆధారాలను పకడ్బందీగా సేకరించి, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పటిష్ఠమైన దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కేసులో సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించి, సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో బాధితుల ఆచూకీ కనుగొనేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# మునిపల్లిలో 76 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..



**మునిపల్లి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్):**
మునిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 76 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మునిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసూల్ పటేల్, తహశీల్దార్ రంగారావు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షల ఎల్‌ఓసీ చెక్కు అందజేత



**నారాయణఖేడ్, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన రెహానా వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న రెహానాకు ఆర్థిక సహాయం అందించేందుకు మంజూరైన ఈ చెక్కును ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తుల్జాపూర్ భవానీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్‌చెరు, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్ శ్రీ తుల్జా భవానీ మాత ఆలయాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తమ బృందంతో కలిసి అక్టోబర్ 13, మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి తుల్జాపూర్ భవానీ మాతను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని, పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# నర్సాపూర్‌లో ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పర్యటన.. వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ




**నర్సాపూర్, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు నర్సాపూర్‌లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు రామచంద్రాపూర్‌లో జెండా ఆవిష్కరణ, సభ నిర్వహణతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరే కార్యక్రమం జరిగింది. అనంతరం ఉదయం 11 గంటలకు నర్సాపూర్‌లోని స్థానిక సాయికృష్ణ గార్డెన్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్‌వీవై (=వ్), ఏడీఐపీ (ూణఖ్రా) పథకాల కింద ఏఎల్ఐఎమ్‌సీఓ ద్వారా సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు సహాయక పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, జిల్లా కోశాధికారి అంజి గౌడ్, బీజేపీ నర్సాపూర్ పట్టణ కన్వీనర్ ప్రేమ్ కుమార్ యాదవ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోడల రాణి, బీజేపీ నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- అమీన్‌పూర్‌లోని ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య





**సంగారెడ్డి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య అమీన్‌పూర్‌లోని శ్రీవాణి నగర్‌లో ఉన్న ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, దైనందిన జీవన పరిస్థితుల గురించి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతి, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వృద్ధులకు నాణ్యమైన ఆహారం, తగిన వైద్య సంరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి ఆరోగ్యం, భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి శారీరక సంరక్షణతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మీయత, గౌరవం, భావోద్వేగపరమైన మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుల హక్కులు, సంక్షేమం, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలను వివరించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, వారి హక్కులకు భంగం కలిగించడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు చట్టపరమైన సహాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు సంస్థను సంప్రదించాలని సూచించారు. వృద్ధులకు తమ హక్కులపై అవగాహన కల్పించడం, వారి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను చూపించడం సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ, గౌరవం, ఆప్యాయతతో వ్యవహరిస్తూ, వారి అవసరాలను గుర్తించి తగిన సంరక్షణ అందించాలని పేర్కొన్నారు. వృద్ధులు సమాజానికి అందించిన సేవలను గుర్తించి, వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వృద్ధాశ్రమాల నిర్వహణలో పరిశుభ్రత, భద్రత, వైద్య సేవలు, వృద్ధుల వ్యక్తిగత గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే న్యాయ అవగాహన కార్యక్రమాల ద్వారా వృద్ధులు సహా సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయంపై అవగాహన కల్పిస్తూ, అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు.

# తెలంగాణ విద్యార్థి ఉద్యమ కెరటం కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ విజ్ఞప్తి



**సూర్యాపేట, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):**
తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి రానున్న ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరఫున అవకాశం కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ అంశంపై సానుకూలంగా స్పందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన చారిత్రాత్మక ఉద్యమంలో డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారని రాజేష్ పేర్కొన్నారు. శారీరక పరిమితులను అధిగమించి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించారని తెలిపారు. అనేక ఉద్యమ సంఘాలకు నాయకత్వం వహిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమ సమయంలో ఆయనపై సుమారు 100 కేసులు నమోదైనప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాటం సాగించారని తెలిపారు. అప్పటి ప్రభుత్వ పోలీసు నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఇచ్చిన పిలుపులకు అనుగుణంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కష్టనష్టాలను ఎదుర్కొన్న వాసుదేవరెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి శాసనమండలికి పంపాలని కోరారు. ఆయనలాంటి ఉద్యమ నాయకుడికి రాజకీయ అవకాశం కల్పించడం ద్వారా వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన పార్టీగా బీఆర్ఎస్ గుర్తింపు పొందుతుందని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా వికలాంగులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొంటూ, అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ వికలాంగుల విభాగాల్లో పనిచేస్తున్న అర్హులైన నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృషిత్ మియా, సంఘం నాయకులు ఇటుకల వెంకట్, డబ్బుల లక్ష్మారెడ్డి, ఎర్రోళ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ రామాలయం సెంటర్‌లో ఘనంగా మహా అన్నదానం

- నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ.. పాల్గొన్న సర్పంచ్ నారగాని రాంబాయి



**చింతకాని, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, భవానీ దీక్ష మాలధారులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పండుగల సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తి, సామాజిక ఐక్యత పెంపొందుతాయని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దేవస్థాన ధర్మకర్తలు ఏటుకూరి శిరీష, వెగ్గళం పాండురంగాచారి, పాడిశాల మైసయ్య, వేముల కృష్ణ, వెచ్చా మంగయ్య, సిరిసాని రమణప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫణిహారం వెంకట రమణాచార్యులు, అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నారగాని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, కోమిని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు, నెల్లూరి రమేష్, రౌత్ అప్పారావు, ప్రజాదర్బార్ రిపోర్టర్ గద్దం విజయ్, కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు, నన్నక నాగేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, ఆలస్యం శీను, కోలేటి పెద్ద బ్రహ్మం, చిన్న బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అన్ని ఆస్పత్రుల్లో చికిత్సల ధరలను ప్రదర్శించాలి: కేంద్రం సూచన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**




దేశంలోని అన్ని ఆస్పత్రుల్లో అందించే చికిత్సలు, వైద్య సేవలకు సంబంధించిన ధరలను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసిన కేంద్రం, ప్రతి చికిత్సకు సంబంధించిన ధరల వివరాలను ఆంగ్లంతో పాటు ఆయా రాష్ట్రాల స్థానిక భాషల్లోనూ ప్రదర్శించాలని పేర్కొంది. ఈ నిబంధన అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని స్పష్టం చేసింది. ఆస్పత్రుల్లో చికిత్సల ఖర్చుల విషయంలో రోగులు, ఆస్పత్రుల మధ్య తలెత్తే వివాదాలను తగ్గించడం, వైద్య బిల్లులపై వచ్చే ఫిర్యాదులను నివారించడం, రోగులకు చికిత్సల ధరలపై ముందస్తు అవగాహన కల్పించడం ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# కేసుల దర్యాప్తులో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి..

**-బాధితులకు సత్వర న్యాయం అందించాలి..**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**






(సందేశం టైమ్స్ ప్రతినిధి):
కేసుల దర్యాప్తులో నాణ్యత, ఖచ్చితత్వం పాటిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్‌స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రైటర్లకు కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రైటర్లతో స్వయంగా మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాలు, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియపై వారికి ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని స్పష్టంగా, సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. సాక్షులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను వాస్తవాల ఆధారంగా నమోదు చేయాలని, సాక్ష్యాధారాల సేకరణ, భద్రపరచడం, కేసు వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని తెలిపారు. ఆధునిక పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డితో పాటు ఇతర పోలీసు అధికారులు, జిల్లాలోని పోలీస్‌స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల రైటర్లు పాల్గొన్నారు.

# చేనేత భవనంలో చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించిన చేనేత పారిశ్రామిక సహకార అధ్యక్షుడు చెన్న రవి కుమార్



(సందేశం టైమ్స్ ప్రతినిధి):
ఆర్మూర్ లైన్స్ క్లబ్ సీనియర్ ప్రతినిధి లయన్ చిన్నారెడ్డి ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘాని కి విచ్చేసి ఉత్పత్తులను పరిశీలించి ఈ విధంగా చేనేత సహకార సంఘాని గురించి మాట్లాడినారు చేనేత వస్త్రాలు ధరించండి పర్యావరణాన్ని కాపాడండి కరెంట్ అవసరం లేదు చేనేత మగ్గం చేత్తో నడుస్తుంది, ఫ్యాక్టరీలాగా కరెంట్, డీజిల్ వాడదు - కాలుష్యం ఉండదు కెమికల్ తక్కువ మిల్లు బట్టల్లో ఎక్కువ కెమికల్ రంగులు వాడతారు. చేనేత సంఘం లో సహజ రంగులు ఎక్కువ వ్యర్థాలు ఉండవు ఫ్యాక్టరీ వ్యర్థాలు నదుల్లో కలవవు 100% సహజం పత్తి, పట్టు లాంటి సహజ పదార్థాలతో తయారవుతుంది, ప్లాస్టిక్ (పాలిస్టర్) కాదు సింపుల్ గా మీరు ఒక చేనేత చీర కొంటే, ఒక చెట్టు నాటినంత పుణ్యం, ఒక కాలుష్య ఫ్యాక్టరీని ఆపినంత మంచి. ఇది గాంధీజీ కూడా చెప్పిన సందేశమే ఖాదీ ధరించండి ఇలా తనవంతుగా చేనేతను ప్రమోషన్ దిశగా మాట్లాడారు. ఆర్మూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చెన్న రవికుమార్ వారి సంఘంలో ఉత్పత్తి అయినటువంటి చేనేత శాలువాతో ఘనంగా చేనేత భవనంలో చిన్నా రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

సంగారెడ్డి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అన్ని జిల్లాల్లో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాల్లో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై ఆమె సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాణీ ప్రసాద్ మాట్లాడుతూ



జిల్లాల్లోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బతుకమ్మ పాటల పోటీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు ఉపయోగపడే సందేశాలతో పాటలు రూపొందించేలా మహిళా సంఘాలు, యువతను ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను సంబంధిత జిల్లాలకు బదిలీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించడంతో పాటు సంబంధిత వివరాలతో ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ పాండు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, డీఆర్‌డీఓ ఏపీఎం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు బోనకల్ బీసీ గురుకుల విద్యార్థుల ఎంపిక



బోనకల్, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
ఖమ్మం జిల్లా కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్-19 చెస్ పోటీల్లో బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కళాశాలకు చెందిన ఈశ్వర్, లోకేష్, వరుణ్, ఆదిత్య తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డీసీఓ, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీఓ సీహెచ్. రాంబాబు విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పి. వెంకటేశ్వర్లు, పి. వెంకట్రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రూ.71.40 లక్షల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సందేశం టైమ్స్(ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ )అక్టోబర్ 14
కంది ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి రూ.71.40 లక్షల విలువైన 142.8 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 35 ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసి, రవాణాకు ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేశారు. సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఈ తనిఖీలు చేపట్టాయి. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల రవాణా గురించి సమాచారం ఉంటే 8712656777 నంబర్ కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

# మెదక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం రజక సంఘం ఆధ్వర్యంలో తీవ్ర జోగిపేట లో నిరసన



అందోల్ : సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ అక్టోబర్ 14
జోగిపేట రజక సంఘం ఆధ్వర్యంలో మెదక్ లో జరిగినటువంటి ఐలమ్మ విగ్రహం విధ్వంసం కు నిరసనగా ఈరోజు జోగిపేట హనుమాన్ టెంపుల్ దగ్గర అందరము రజకులు అందరూ కలిసికట్టుగా ధర్నా చేయడం జరిగింది. జోగిపేట జోగినాథ చౌరస్తా లో భారీ ఎత్తున ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదని రజక కుటుంబ సభ్యులు అందరం మేమే శాంతియుతంగా ధర్నాను విరమించడం జరిగింది. దీనికి కారణమైన ఐలమ్మ విగ్రహ విధ్వంస కారులను తక్షణమే పోలీసు అధికారులు వారిని పట్టుకుని తగిన శిక్ష వేయవలసిందిగా కోరుకుంటున్నాం

# చిట్కుల్ గ్రామంలో తాగునీటి కష్టాలు

**- నాలుగైదు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తుల అవస్థలు**



చిట్కుల్, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
మెదక్ జిల్లా చిలిపిచెడు మండలం చిట్కుల్ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగైదు రోజులుగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి కోసం గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి పైపులైన్ తవ్వకం పనులు జరుగుతున్నాయని గ్రామ కారోబార్ మన్నె పద్మయ్యతో పాటు కిరణ్, వెంకటమ్మ, స్వరూప, ఉదయ్, కిరణ్ తెలిపారు. పైపులైన్ పనుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేసి, గ్రామంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులకు చైర్మన్ జాప్యంపై కౌన్సిలర్ల అసంతృప్తి

- సమావేశం జరిగి 50 రోజులైనా సీ ఆర్ ఫైల్‌కు జాప్యమెందుకో
- వార్డుల అభివృద్ధికి రాజకీయ గ్రహణం!
- షబ్బీర్ అలీ ఆదేశించినా ముందుకు సాగని టేబుల్ ఎజెండా పనులు
- మున్సిపల్‌లో ఆధిపత్య పోరుతో ప్రజలకు తప్పని ఇక్కట్లు




(సందేశం టైమ్స్ ప్రతినిధి):
మున్సిపల్‌లో రాజకీయ ఆధిపత్య పోరు వార్డుల అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందా? ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలోనూ రాజకీయాలు జోక్యం చేసుకుంటున్నాయా? ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో టేబుల్ ఎజెండాలో చేర్చిన వార్డు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.6 లక్షల నిధుల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సమావేశం జరిగి సుమారు 50 రోజులు కావస్తున్నా, సంబంధిత పనులకు మున్సిపల్ చైర్మన్ సంతకం అలస్యంలో ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

**అధికారులు వెళ్లినా.. సంతకం రాకున్నా!**

టేబుల్ ఎజెండాలో చేర్చిన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పలుమార్లు చైర్మన్ సంతకం కోసం వెళ్లినప్పటికీ, వారికి నిరాశే ఎదురైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫైళ్లపై సంతకాలు చేయకుండా వెనక్కి పంపుతున్నారనే ప్రచారం మున్సిపల్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ప్రజాప్రయోజనాలకు సంబంధించిన పనుల విషయంలో ఇంత జాప్యం ఎందుకనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత ఆగస్టు 29న జరిగిన మున్సిపల్ సర్వ సభ్య సమావేశంలో టేబుల్ ఎజెండా కింద 6లక్షల పనులకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు నెలలు కావస్తున్నా మున్సిపల్ చైర్మన్ సంతకం చేయడం ఆలస్యంపై విమర్శలు వస్తున్నాయి.

**షబ్బీర్ అలీ ఆదేశించినా ఫలితం శూన్యమా?**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సైతం టేబుల్ ఎజెండా పనులకు సంతకాలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. పలు మార్లు స్వయంగా, ఫోన్ ద్వారా ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు సంతకం జరగకపోవడంపై రాజకీయ వర్గాల్లో, కౌన్సిల్ లో చర్చ జరుగుతోంది. ఈ జాప్యానికి కారణాలేమిటి? అభివృద్ధి పనుల ఫైల్‌పై సంతకం నిలిచిపోవడం వెనుక ఏమైనా రాజకీయ కారణాలున్నాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంపై మున్సిపల్ చైర్మన్ వివరణ వెలువడితేనే జాప్యానికి అసలు కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ప్రజా సమస్యల కంటే రాజకీయాలే ముఖ్యమా?**

కామారెడ్డి మున్సిపల్‌లో తరచూ తలెత్తుతున్న వివాదాలు, రాజకీయ ఆధిపత్య పోరు కారణంగా 49 వార్డుల్లో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. డ్రైనేజీల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా వంటి అత్యవసర సమస్యల పరిష్కారంపై తగినంత దృష్టి సారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటే, పాలకవర్గంలోని విభేదాలు అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పలు వార్డుల్లో తాగు నీటి ఎద్దడి వల్ల మోటార్లు కాలిపోయిన రిపేర్ చేయడంలో ఇంజనీరింగ్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**సంతకం ఎప్పుడు? పనులు ఎప్పటికి?**

రూ.6 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ ఎప్పుడు కదులుతుంది? మున్సిపల్ చైర్మన్ సంతకం ఎప్పుడు లభిస్తుంది? వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులకు ఎప్పుడు మోక్షం లభిస్తుంది? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రూ.6లక్షల పనులకు సంతకం కాగానే ఇంజనీరింగ్ విభాగం పనులకు టెండర్ పిలిచి వెంటనే చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తుంది.

# అక్టోబర్ 21 నుంచి పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు..

-విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం.. లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు

-అక్టోబర్ 31 వరకు అవగాహన కార్యక్రమాలు: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

(సందేశం టైమ్స్ ప్రతినిధి):
కామారెడ్డి జిల్లాలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, విద్యార్థులు, యువతలో పోలీస్ శాఖ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అమరవీరులకు ఘన నివాళులు అక్టోబర్ 21న జిల్లా పోలీస్ కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, అమరవీరుల కుటుంబాల పరామర్శ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రధాన కూడళ్లలో సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు విద్యార్థులు, పోలీసు అధికారులు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొనవచ్చని ఎస్పీ తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పోలీసుల, పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర అనే అంశాలను కేటాయించారు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో తమ పాత్ర అనే అంశాలపై పోటీలు నిర్వహించనున్నారు. పోలీసు సిబ్బందికి కూడా రెండు కేటగిరీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, సామాజిక మాధ్యమాల సద్వినియోగం వంటి అంశాలపై పోటీలు ఉంటాయి. ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి, పోలీసు వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం అనే అంశాలను కేటాయించారు. ఒక్కో వ్యాసం 500 పదాలకు మించకూడదు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియో చిత్రీకరణపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పోలీసుల ప్రజాసేవలు, రహదారి భద్రత, సైబర్ నేరాల నివారణ, ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సహాయక చర్యలు



తదితర అంశాలపై ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలు రూపొందించవచ్చు. పాల్గొనేవారు మూడు ఛాయాచిత్రాలను 10ఐ8 అంగుళాల పరిమాణంలో సమర్పించాలి. లఘు చిత్రం మూడు నిమిషాలకు మించకూడదు. పూర్తి వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌లో సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ ఛాయాచిత్రాలు, మూడు ఉత్తమ లఘు చిత్రాబిలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నారు. అక్టోబర్ 24లోగా ఎంట్రీలు అందజేయాలి పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలను అక్టోబర్ 24వ తేదీలోపు కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటీ కోర్ విభాగంలో రవి కుమార్‌కు అందజేయాలని ఎస్పీ సూచించారు. వివరాలకు 9963308978, 8712526113 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఎన్‌సీఎల్ పరిశ్రమ బస్సు ఢీకొని రిక్షా కార్మికుడు మృతి

- హుజూర్‌నగర్ పాత బస్టాండ్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం

(సందేశం టైమ్స్ ప్రతినిధి):
సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎన్‌సీఎల్ పరిశ్రమకు సంబంధించిన బస్సు ఢీకొనడంతో రిక్షా కార్మికుడు పిట్టల రమణ (70) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంతో స్థానికంగా విషాదం నెలకొంది. రిక్షా కార్మికుడైన పిట్టల రమణ మృతి చెందడంతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అఖిల భారత కబడ్డీలో కామారెడ్డి విద్యార్థుల సత్తా..

-ప్రథమ స్థానంతో సత్తాచాటిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థులు



(సందేశం టైమ్స్ ప్రతినిధి):
అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించి సత్తాచాటారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బేతుల్‌లో నిర్వహిస్తున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో దక్షిణ మధ్య క్షేత్రం జట్టు తరపున బరిలోకి దిగిన విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో దక్షిణ మధ్య క్షేత్రం జట్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉత్తర క్షేత్రం జట్టుతో తలపడి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. పట్టుదల, క్రమశిక్షణ, సమన్వయం, జట్టు స్ఫూర్తితో ప్రత్యర్థి జట్టును సమర్థంగా ఎదుర్కొని విజయం సాధించింది. విద్యార్థుల క్రీడా నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడంపై పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాలకు ఈ విజయం మరింత గుర్తింపును తీసుకొచ్చిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. జాతీయస్థాయిలో కామారెడ్డి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# దుర్గామాత దీక్షలో ఉన్న వ్యక్తి చెరువులో మునిగి మృతి..

-స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత..

(సందేశం టైమ్స్ ప్రతినిధి):
కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన సున్నపు శ్రీకాంత్ (30) చెరువులో మునిగి మృతి చెందాడు. దుర్గామాత స్వామి దీక్షలో ఉన్న ఆయన స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన సున్నపు శ్రీకాంత్, తండ్రి సాయిలు, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అక్టోబర్ 12న తనతో పాటు దుర్గామాత దీక్షలో ఉన్న ఇతర స్వాములతో కలిసి గ్రామంలోని ఊర చెరువు వద్ద గల గంగమ్మ ఆలయ సమీపానికి స్నానం చేసేందుకు వెళ్లాడు. అందరూ చెరువులో స్నానం చేస్తుండగా, నీటి లోతు ఎక్కువగా ఉండటంతో శ్రీకాంత్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. ఊపిరాడక మృతి చెందినట్లు సమాచారం. మృతుడి భార్య సున్నపు సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాన్సువాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల సూచన చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లో స్నానం చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నీటి లోతు తెలియని ప్రదేశాల్లోకి దిగవద్దని, తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కొండా మురళి గారిని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

(సందేశం టైమ్స్ ప్రతినిధి):



శాసనమండలి మాజీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండా మురళిని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, మాజీ డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్సోజు నరేష్, గుణగంటి సతీష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, కోడి కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీవిజయదుర్గా నవరాత్రి ఉత్సవాలు

(సందేశం టైమ్స్ ప్రతినిధి):



శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేక అలంకారం విజయదుర్గా అమ్మవారి నిర్వాహకులు యెర్రా కామేష్కొత్తగూడెం కల్చరల్ మధురబస్తీలో రాజేందర్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా,భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేకంగా అలంకరించి,వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అన్నపూర్ణాదేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు మధురబస్తీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అమ్మవారిని దర్శించుకుని అభిషేకం అనంతరం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో సందడిగా మారింది.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు యెర్రా కామేష్ ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.రానున్న రోజుల్లో కూడా వివిధ అలంకరణలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యడారి లక్ష్మణ్,బంటు నరేందర్,లక్కీ,నిఖిల్,జస్వంత్,దాసరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనా చారి ఘనంగా జన్మదిన వేడుకలు

- పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు

(సందేశం టైమ్స్ ప్రతినిధి):



ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ సెంటర్లో తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూనా చారి జన్మదిన వేడుకలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల కమిటీ అధ్యక్షులు ఎండి బాబుమియా( చిరు ) ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంచుతూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం పాల్గొని మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూధనాచారి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కార్యదర్శి వంగేటి ప్రభాకర్, మండల అధ్యక్షులు ఎండి బాబుమియా, ఉపాధ్యక్షులు అంకత రవి ,ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజన్న, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు భాష బోయిన సాగర్, నీరుకుల్లా గ్రామ అధ్యక్షులు పసుల లక్ష్మీనారాయణ తో పాటు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్న : మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్

(సందేశం టైమ్స్ ప్రతినిధి):



సూర్యాపేట పట్టణ కేంద్రంలో మున్సిపల్ పరిధిలో 22వ వార్డు దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత అమ్మ వారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరారు .

# గిరిజనుల హక్కుల సాధన ఆధార్ పార్టీతోనే సాధ్యం :ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు. ఈడా శేషగిరి రావు

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ నిధులు పూర్తిగా వారికే ఖర్చు చేయాలి
- రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం
- ఆధార్ పార్టీ పినపాక నియోజకవర్గ సమావేశంలో డా. ఈడా శేషగిరిరావు

(సందేశం టైమ్స్ ప్రతినిధి):

: గిరిజనుల హక్కుల సాధన ఆధార్ పార్టీతోనే సాధ్యమని, గిరిజనులకు అండగా ఆధార్ పార్టీ ఉంటుందని, ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా .ఈడా శేషగిరిరావు అన్నారు. మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ ఆధార్ పార్టీ కార్యకర్తల సమావేశం కల్తీ రమేష్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో డా.శేషగిరిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీటికి సరైన ప్రత్యామ్నాయం ఆధార్ పార్టీయేనని ఆయన అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని శేషగిరిరావు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ నిధులు పూర్తిస్థాయిలో ఆయా వర్గాల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తి గా ఆధార్ పార్టీని తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2028జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో ఆధార్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.ఆధార్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబోజి బుడయ్య,రాష్ట్ర ఎస్ టీ సెల్ అధ్యక్షులు అల్లెం వెంకటేశ్వర్లు,



రాష్ట్ర ౦ఏ సెల్ అధ్యక్షులు బండ రాజారామ్, రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తయ్య దొర,సెక్రటరీ నరేష్, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కల్లూరి రాణి,కొత్తగూడెం ఇంచార్జి ప్రేమ్ దయాళ్, ఇల్లందు ఇంచార్జ్ అల్లెం రామ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు, ఆదార్ పార్టీ నాయకులు తల్లాడ వెంకన్న, అంబోజు రవి, కొప్పుల సునీల్, ఈడ శ్రీనివాస్, బొంగోని గణేష్, జనగాం సరిత, వెంకట కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలం సీజన్ వచ్చేసింది...

- పోషకాలు ఫలం.... ఈ సీతాఫలం...
- డాక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి...

(సందేశం టైమ్స్ ప్రతినిధి):

అక్టోబర్ 13. సీతాఫలం వచ్చేసింది. పోషకాల ఫలం... ఈ సీతాఫలం అని ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. సీతాఫలం అంటే చాలామందికి ఎంతో ఇష్టమైన పండు. బయట గట్టిగా, పొరలుగా కనిపించినా లోపల తెల్లటి మెత్తని గుజ్జు, తియ్యటి రుచి ఉంటుంది. సీతాఫలంలో ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. సాధారణంగా మన దేశంలో సీతాఫలం వర్షాకాలం చివరి నుంచి శరదృతువు వరకు ఎక్కువగా లభిస్తుంది. అయితే ప్రాంతం, వాతావరణం, పండు రకాన్ని బట్టి సీజన్‌లో కొంత మార్పు ఉండవచ్చు. సీతాఫలం తినడానికి ఈ సీజన్‌నే మంచి టైంగా భావించవచ్చు. సాధారణంగా ఆగస్టు నుంచి నవంబర్ వరకు మార్కెట్‌లో సీతాఫలాలు ఎక్కువగా కనిపిస్తాయి. ముఖ్యంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో చాలా ప్రాంతాల్లో ఇవి విస్తృతంగా లభిస్తాయి. సీజన్‌లో దొరికే పండ్లు తాజాగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే సీతాఫలం కొనాలనుకుంటే సీజన్‌లోనే తీసుకోవడం మంచిది. వర్షాకాలం చివర్లో సీతాఫలాలు ఎక్కువగా కనిపించడానికి చెట్టుకు అనుకూలమైన వేడి, తేమ లభించడం ఒక కారణం. కొన్ని రకాల సీతాఫలాలు ఆగస్టు-- సెప్టెంబర్ సమయంలోనే పక్వానికి వస్తాయని ఐ సి ఏ ఆర్ సమాచారం చెబుతోంది. అయితే అన్ని ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు ఒకేలా



ఉండవు కాబట్టి పండు లభించే సమయం కూడా మారవచ్చు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో సీతాఫలం తినవచ్చా అనే సందేహం చాలామందికి ఉంటుంది. ఈ సమయంలో బాగా పండిన, తాజాగా ఉన్న సీతాఫలాన్ని తినవచ్చు. పండు కొనేటప్పుడు కేవలం పరిమాణాన్ని మాత్రమే చూడకుండా అది పక్వానికి వచ్చిందా, పాడైందా అనే విషయాన్ని కూడా గమనించాలిమంచి సీతాఫలం సాధారణంగా కొద్దిగా మెత్తగా ఉంటుంది. తొక్కపై ఉన్న భాగాలు కొద్దిగా విడిపోయినట్లు కనిపించవచ్చు. పండినప్పుడు సహజమైన వాసన వస్తుంది. చేతితో మెల్లగా నొక్కితే కొద్దిగా మెత్తగా అనిపిస్తుంది. చాలా గట్టిగా ఉన్న పండు పూర్తిగా పండకపోయి ఉండవచ్చు. అలాంటి పండును కొంతకాలం ఇంట్లో ఉంచి సహజంగా పండిన తర్వాత తినవచ్చు. చెట్టుపైనే పూర్తిగా పండిన సీతాఫలమే మంచిది, ఇంట్లో పండించినది మంచిది కాదు అని చెప్పలేం.సీతాఫలం ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. అయితే ఏ పండునైనా



మితంగా తినడం మంచిది. ఎక్కువగా తింటే కొందరికి కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా జీర్ణక్రియలో అసౌకర్యం కలగవచ్చు. ఇది తియ్యటి పండు కాబట్టి మధుమేహం ఉన్నవారు తమ ఆహార ప్రణాళికకు అనుగుణంగా పరిమాణాన్ని చూసుకోవాలి. అలాగే ఏదైనా పండు తిన్న తర్వాత దురద, వాపు లేదా ఇతర అలర్జీ లక్షణాలు కనిపిస్తే దాన్ని తినడం ఆపి వైద్యుడిని సంప్రదించాలి.సీతాఫలం తినడానికి తప్పనిసరిగా ఒక ప్రత్యేక సమయం ఉండాల్సిన అవసరం లేదు. ఉదయం లేదా మధ్యాహ్నం ఒక పండుగా మితమైన పరిమాణంలో తీసుకోవచ్చు. మొత్తంగా చెప్పాలంటే, సీతాఫలం ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఎక్కువగా లభించే సీజనల్ పండు. సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా బాగా దొరుకుతుంది. తాజాగా, బాగా పండిన సీతాఫలాన్ని ఎంచుకుని, గుజ్జును మాత్రమే తిని, గింజలను తొలగించి మితంగా తీసుకోవడం మంచిది.

# స్టూడియో 18 న్యూస్ ఛానల్ దసరా అవార్డ్స్ పోస్టర్ను ఆవిష్కరించిన రాజనాల శ్రీహరి

- వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

(సందేశం టైమ్స్ ప్రతినిధి):

స్టూడియో 18 న్యూస్ ఛానల్ దసరా అవార్డును పోస్టర్ లాంచింగ్ చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి స్టూడియో 18 తెలుగు న్యూస్ ఛానల్ దసరా పండగ పురస్కరించుకొని హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డ్స్ ఎవరైతే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి ఉత్తమ పేరు వచ్చిన వారికి దసరా పురస్కార్ అవార్డులు ఈ నెల 17 అక్టోబర్ 20 26 రోజున భద్రకాళి ఫంక్షన్ హాల్ హండ్రెడ్ వరంగల్ నందు ఈ అవార్డు రైతులకు ఉదయం 11 గంటలకు ఆధితుల చేతుల మీదగా అవార్డు పురస్కారాలు ఇవ్వబడును కనుక అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మంగళవారం పోస్టర్ లాంచ్ ఈ కార్యక్రమం హంటర్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో లాంచ్ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్టూడియో 18 వారు ఫిఫ్త్ యానివర్సరీ కార్యక్రమం సందర్భంగా ఈ అవార్డులు ఇవ్వడం అదృష్టమని వారిని సభాముఖంగా




వారి సీఈఓ జిల్లా రమేష్ ను మరియు బిరుదురని అభినందించారు ఈ కార్యక్రమంలో బిల్లా రమేష్ బాబు వీరు రవీందర్ పోలేపాక ప్రసాద్ నాగపురి మల్లేశం డింగిల్కర్ హుస్సేన్ జి మాగంటి శివ తదితరులు పాల్గొన్నారు.